పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాల్సిందే....!

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

భూమిలేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు డిమాండ్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని,అందుకు గాను 6 కోట్ల70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని . కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో తీవ్రంగా విఫలమవుతుందిని రైతుల ఉసురు తగులుతుందని రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వం పతనం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం విజయనగరం కలెక్టరెట్ వద్ద రైతుల సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో నిరసన చేపట్టి డి.ఆర్.ఓ నూకరాజు వినతిపత్రం అందచేసారు. ఈ సందరరేగా పి. కామేశ్వరరావు మాట్లాడుతూ తేమ శాతం పేరుతోనూ,ధాన్యం రంగు మారిందని, రాళ్ళురప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్చార్జిలు, కస్టోడియన్ ఆఫీసర్లు కలిసి రైస్ మిల్లర్స్ తో కుమ్మక్కై ధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నరన్నారు. దీంతో 75 కేజీల బస్తాను రూ.1200 అమ్ముకొని బస్తాకు రూ.400 నుంచి 500 వరకు నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీ.యం యాప్,సీం యాప్ ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వ్యవసాయం తీవ్రసంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రైతాంగ ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని తెలిపారు. ఇది చాలదన్నట్టు రైతు ప్రయోజ నాలకు నష్టం చేసే విధంగా సీడ్ బిల్లు, విద్యుత్తు బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను వల్ల రూ.5500 కోట్లు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.1000 కోట్ల మేర రైతులకు నష్టం జరిగిందన్నారు. ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైన రైతాంగానికి నష్ట పరిహారం అందించలేదు.కూటమి సర్కారు ఆధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వఛరేద పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో భీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారన్నారు. ప్రక ృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయకపోతే కూటమి ప్రభుత్వ పతనం ఖాయమని కామేశ్వరరావు హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) దేగల అప్పలరాజు లు మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలనుమద్దతు ధరలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతోపాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ,ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలి. మార్కెట్ లో ధరలు పడిపోయి నష్టపోతున్న అరటి,నిమ్మ,బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రైతులను సమీకరించి దశలవారి పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. రంగరాజు, ఖండిపిల్లి భీముడు, దేగల అప్పలరాజు, పురం అప్పారావు, ఎన్. నాగభూషణం, జిల్లా సమితి సభ్యులు పొందూరు అప్పలరాజు, మొయిద పాపారావు, బూర వాసు, సుమన్, ఎ ఐ వై ఎఫ్ వెలగాడ రాజేష్, ఎ ఐ ఎస్ ఎఫ్ చరణ్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల ఉల్లంఘనలను అరికట్టడానికి సమష్టిగా కృషి చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత

ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం, కంటోన్మెంట్ : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుశారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సహాయ శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎం.బబిత ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సార్వత్రిక హక్కుల ప్రకటనను ఆమోదించిన జ్ఞాపకార్థము ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మానవ హక్కులు ప్రతి వ్యక్తికి జన్మనిచ్చిన ప్రాథమిక హక్కులు అని, కులం-మతం - జాతి -లింగం- వైవిధ్యాలకు అతీతంగా ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. హింస వివక్ష బలహీనవర్గాలపై జరుగుతున్న హక్కుల ఉల్లంఘనలను అరికట్టడంలో విద్యార్థులు, పౌర సమాజం,ప్రభుత్వ యంత్రాంగం, సమిష్టిగా క ృషి చేయాల్సి ఉందని వారు తెలిపారు.ఇందుకు సంబంధించి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సహాయం చేస్తుందని, పౌర హక్కులను కాపాడటంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ముందుంటుందని తెలియజేశారు.అందుకు ఈ న్యాయ సహాయ శిబిరం ఉపయోగపడుతుందని కక్షిదారుల సందేహాలను సమస్యలను పరిష్కరించడానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలియజేశారు.ఈ సందరరేగా మానవ హక్కుల చరిత్ర, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు బాలల మహిళల దివ్యాంగుల హక్కులు న్యాయ సహాయం లభ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించే బాధ్యత మనందరిపై ఉందని ఈ కార్యక్రమంలో తెలిపారు.అనంతరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నిర్వహిస్తున్న విధులను జాతీయ లోక్ అదాలకు సంబంధించిన సందేశాన్ని ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు చేరు అవ్వాలని ఉద్దేశంతో సంచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇతర న్యాయమూర్తులు బార్ మెంబర్స్ కక్షిదారులు పాల్గొన్నారు.

లినియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి

రూ.10 కోట్ల మంజూరు

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపుకోట నియోజకవర్గం లో గ్రామీణ రహదారుల అభివ ృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుందని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఎస్.కోట, వేపాడ, కొత్తవలస మండలాల్లో 16.71 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణాలకు రూ.9.28 కోట్లతో ఉత్తర్వులు జారీ చేసింది.గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడడానికి ఇది పెద్దదిక్కుగా నిలుస్తుందని స్థానికులు అభినందించారు. నియోజకవర్గానికి దాదాపు రూ.10 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్కు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ,చూపుతున్నందుకు ఎమ్మెల్యే అభినందించారు.

జ్వరాలపై అప్రమత్తం...

విశాలాంధ్ర-జామి: ప్రజలకు జ్వర లక్షణాలు ఉన్న ఎడల వైద్య సిబ్బందిని సంప్రదించాలని జామి వైద్యాధికారులు డా. ఆర్.సామ్రాజ్య లక్ష్మి, డా. ఎన్.నాగ శ్వేత అన్నారు. బుధవారం వెన్నె గ్రామంలో ఇంటింటి ఆరోగ్య సర్వే జరుగుతున్న తీరును ప్రత్యేకంగా డా.ఎన్.నాగ శ్వేత పరిశీలించారు. ఈ సందరరేగా వైద్యాధికారి మాట్లాడుతూ, తలనొప్పి, కండరాల నొప్పులు, ఆకస్మికంగా జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండ పరీక్షలు, మందులు కోసం ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మంచి ఆహారపు, వ్యాయామపు అలవాటులను పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని, కావున వారి సేవలను వినియోగించు కోవాలని అన్నారు. పాము కాటు, కుక్క కాటు వాక్సిన్లు మరియు మందుల కొరత లేదని తెలియ చేశారు. ఆరోగ్య శిబిరమును నిర్వహించి పలువురికి ఆరోగ్య పరీక్షలు, తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలను అమలు చేయని అధికారులు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఏపీ హైకోర్టు ఆదేశాలను మండల స్థాయి అధికారులు అమలు చేయలేదని మండలంలోని రెల్లి గౌరంపేట గ్రామానికి చెందిన పినిశెట్టి వెంకట క ృష?ప్ప, చంద్రమ్మ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జమాదేవిపేట పంచాయితీ లో ఉన్న మల్లి వీడు రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబరు 36/4 సి 30 సెంట్లు భూమి తనదేనని ఇటీవల అదే రిల్లీగౌరంపేట గ్రామానికి చెందిన గేదెల అప్పన్న దొర, గేదెల వెంకట శివ రాము అను ఇద్దరి అన్నదమ్ములు మధ్య భూ వివాదం విజయనగరం జిల్లా సెషన్స్ సివిల్ కోర్టులో నడుస్తూ ఉండేదని సదర జిల్లా కోర్టు ఈ భూ వివాదాన్ని ఇటీవల కాలంలో డిస్మిస్ చేయడం వలన గేదెల అప్పన్న దొర, గేదల వెంకట శివరా ము అనే ఇద్దరు అన్నదమ్ములు కలసి తన భూమిలో ఉన్న చిరు వ్యాపారాలు చేసుకొనుటకు లీజుకు ఇచ్చినందువలన దౌర్జన్యంగా ఇటివల కాలంలో జెసిబి యంత్రాలతో అక్రమంగా, న్యాయంగా తన భూమిలో వ్యాపారాలు చేసుకుంటున్నా వారి షాపులను తొలగించి నా కారణంగా ఇదే భూమి వివాదంపై ఏపీ హైకోర్టుని ఆశ్రయించగా జిల్లా ఉన్నతాధికారులకు, మండల స్థాయి ఎంపీడీవో, స్థానిక పోలీస్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శి కి ఇప్పటివరకు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను 90 రోజులలో నిలిపివేసి నిర్మించిన నిర్మాణాలను తొలగించి విధంగా చర్యలు చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు అధికారులు చర్యలు చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రతులను సంబంధిత అధికారులకు నేరుగా తనే వెళ్లి ఇచ్చి ముట్టినట్లుగా సంతకాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాలను అమలు చేసి అక్రమ కట్టడాలు నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

ధాన్యం సేకరణ పక్కాగా జరగాలి

బి.జి లు సమర్పించని మిల్లులను డీ ట్యాగ్ చేస్తాం : జేసీ

విశాలాంధ్ర-విజయనగరం: ధాన్యం సేకరణలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ ఆదేశించారు. బుధవారం జేసీ రెవిన్యూ అధికారులతో వర్చువల్ గా సమీక్షించారు. ధాన్యం సేకరణ, అందరికీ గ ృహాలు, వెబ్లాండ్ మ్యుటేషన్స్, కాస్ట్ వెరిఫికేషన్, జీఎస్ డబ్ల్యు ఆన్లైన్ సర్వీసెస్, పిజిఆర్.ఎస్, రైస్ కార్డ్స్, రీ సర్వే, స్వామిత్వా తదితర అంశాల పై రెవిన్యూ అధికారులు, ఎం.పి.డి.ఓ లు, వ్యవసాయ అధికారుల తో సమీక్షించారు. జిల్లాకు ఖరీఫ్ సీజన్లో 1,23,472 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం నిర?యించగా, ఇప్పటివరకు 1,08,687 మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయినట్లు తెలిపారు. రైతుల నుంచి పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17,578 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించడం జరిగిందని, అలాగే, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి చెల్లింపులు వేగంగా చేస్తూ, ఇప్పటివరకు బ్యాంకుల నుండి ?172.84 కోట్లు బ్యాంక్ గ్యారెంటీలు అందుబాటులోకి వచ్చాయని, రైతులకు ?185.93 కోట్లు చెల్లింపులు చేసినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా రైతు అనుకూలంగా ఉండేలా బాధ్యత గా చేయాలని తెలిపారు. అవసరమైన గన్నీ సంచులను ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల డి.ఎం కు సూచించారు. బాంక్ గ్యారంటీ లు వేగంగా వచ్చేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఎక్కువగా ధాన్యాన్ని తీసుకున్న, బి.జి లు సమర్పించకపోయిన సంబంధిత మిల్లులను డీ ట్యాగ్ చేయాలని తెలిపారు. ఇప్పటికే నోటీస్ లు జారీ చేశామని, వారి వివరణ కోసం చూస్తున్నామని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు హాజరు ప్రతి రోజు పెట్టాలని, హాజరు కానీ వారిని తొలగించాలని ఆదేశించారు.

సత్య డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ కళాశాల లో ఎన్‌సీసీ, ఎన్ఎస్-ఎస్ విభాగాల ఆధ్వర్యంలో, రెడ్ కాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. కాలేజీ విద్యార్థులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానంచేసి తమ మానవతా విలువలను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాలసంచాలకు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ రక్తదానం వంటి మహత్తర సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువతలో సేవా భావం పెంపొందించడం ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సంవత్సరం పొడుగున ఎక్కడ రక్తం అవసరమయిన వెళ్ళి దానం చేస్తున్నారని ఈ క్యాంపులో కూడా 63 మంది రక్త దానం చేశారని,అందులో ఎన్ సి సి బాలురు మరియు బాలికలు కూడా రక్త దానం చేశారని ఈ విధంగ రక్తం దానం చేయగల అర్హత ఉన్నవారు తప్పనిసరిగా దానం చేస్తే మన దేశం లో రక్త నిల్వ కొరత ఉండకుండా ఎన్నో ప్రాణాలను కాపాడ వచ్చి అని అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రోత్సాహకంగా బహుమతులు అందజేయడం జరిగింది కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి సూరప నాయుడు విద్యార్థి సమన్వయకర్తలు క ృషిని ప్రిన్సిపాల్ మరియు సంచాలకులు అభినందించారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. ఆర్. డి. ప్రసాద్ రావు, ఏ పి ఆర్ డి ఎం. రాము, డాక్టర్. దేవి వర ప్రసాద్, స్టాఫ్ లక్ష్మీ, ప్రసాద్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఏం. సాయి కుమార్,

ఎదురుచూపులు ఫలించిన వేళ..!

ఎట్టకేలకు ఎంపికైన కానిస్టేబుళ్ళకు శిక్షణకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

16న సిఎం చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం

22నుంచి శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర -విజయనగరం: గతనాలుగేళ్ళగా ఎదురు చూపులు చూస్తున్న కానిస్టే బుళ్ళగా ఎంపికైన వారి కలలు నెరవేరే సమయం వచ్చేసింది. ఉద్యోగాలకు ఎంపికైనా శిక్షణ ఇవ్వకపోవడంతో అయోమ యంలో ఉన్న అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. అనేక న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకుని చివరకు శిక్షణా తేదీని ప్రకటించింది. దీంతో ఎంపికైన అభ్యర్థులు ఆనందోత్సవంలో ఉన్నారు. 2022లోని నవంబర్ నెలలో గత వైసీపీ 6100 కానిస్టేబుళ్ళ ఎంపికకు నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం ప్రాథమిక పరీక్ష నిర్వహించగా, అనంతరం వైసీపీ ప్రభుత్వం సకాలంలో ఇతర పరీక్షలు నిర్వహించలేదు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం పోలీస్ శాఖ ఇచ్చిన కానిస్టేబుళ్ళ నోటిఫికేషన్, ఎంపిక ప్రక్రియను ముందుకు సాగించింది. అదే తరుణంలో ప్రాథమికంగా ఎంపికైన వారికి ఈవెంట్స్, తుది పరీక్షలను నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 6,015మంది ఎంపిక కాగా, శిక్షణ అర్హతల పరీక్షల అనంతరం 5,551మంది చివరిగా శిక్షణకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక ఫలితాలు ఈఏడాది ఆగస్టులో వెలువడింది. అప్పటినుంచి ఎంపికైన అభ్యర్థులు శిక్షణకోసం ఎదురు చూస్తున్నారు. అంతేకాకుండా ఇతర పరీక్షలకు, ఇతర ఉద్యోగాలకు వెళ్ళకుండా కానిస్టేబుళ్ళ శిక్షణకోసం ఎదురు చూసేవారు ఎక్కువగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో కానిస్టేబుళ్ళ ఎంపికలో 133మంది అర్హత సాదించారు. వీరంతా శిక్షణ తీసుకోడానికి సిద్ధమవుతున్నారు.

16న ప్రారంభం.. 22నుంచి శిక్షణ తరగతులు

కానిస్టేబుళ్ళ శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. 16న మంగళగిరిలోని బెటాలియల్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఈకార్యక్రమానికి శిక్షణకు ఎంపికైన అభ్యర్థుల తల్లిదండ్రులను సైతం ప్రభుత్వం ఆహ్వానించడం గమనించదగ్గ విషయం. ఇక శిక్షణా తరగతులు ఈనెల 22నుంచి ప్రనారంభం అవుతాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు

విజయనగరం ఎస్పీ దామోదర్,

ఈనెల 22నుంచి ప్రారంభం కానున్న కానిస్టేబుళ్ళ శిక్షణా తరగతులుకు ఈజిల్లాలనుంచి హాజరయ్యే అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తున్నాను. శిక్షణా కాలంలో ఎంతో శ్రద్ధగా, సామాజిక, చట్టపరమైన అంశాలను తెలుసుకోవాలని, సేవా భావంతో పనిచేసే పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తెచ్చేలా బాధ్యతగా మెలగాలని సూచించారు.

లోక్ అదాలత్లో కేసులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలి : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలోని వివిధ న్యాయ స్థానాల్లో ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న జిల్లాలోని వివిధ న్యాయ స్థానాల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారం (రాజీ) అయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో నమోదైన కేసుల్లో ఇరు వర్గాలు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ కేసులు, ఎక్సైజ్, రోడ్డు ప్రమాద కేసులు, పెండింగ్ ఈ చలాన్లు మరియు ఇతర కాంపౌండు కేసులను ముందుగా గుర్తించాలన్నారు. ఆయా కేసుల్లో ఇరు వర్గాలతో సంప్రదించి, సమావేశాలు నిర్వహించి, వారు రాజీ అయ్యే విధంగా మానవతా ద ృక్పదంతో వ్యవహరించాలన్నారు. ఇందుకుగాను పోలీసు స్టేషను స్థాయిలో ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ రోజూ లోక్ అదాలతో పరిష్కారమయ్యే కేసులను సంబంధిత అధికారులను పర్యవేక్షించాలని, లోక్ అదాలత్ విజయ వంతం అయ్యేందు అధికారులు, సిబ్బంది ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. కేసుల్లోని ఇరు వర్గాలపై ఒత్తిడి లేకుండా, సహకారాత్మక వాతావరణంలో రాజీ అయ్యేలా వారిని ప్రోత్సహించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తే కేసులు త్వరగా, సానుకూలంగా రాజీ అయ్యే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎక్కువ కేసులు లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడం వలన న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యే కేసులను ప్రతీ రోజూ ఆయా సబ్ డివిజన్లుకు చెందిన డిఎస్పీలు, సీఐలు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పెద్దలకు అప్పగించే కుట్రలను ప్రజలు తిప్పికొట్టండి

మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : భారత రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల్లో పౌరులకు విద్యా వైద్యం ఫలాలు పౌరులకు దక్కాలని కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడానికి కుట్రలు చేస్తున్నారని అందుకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా పట్టణంలో శ్రీ వేణుగోపాల ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమానికి నియోజవర్గ పరిధిలో బాడంగి, తెర్లాం, రాంభద్రపురం బొబ్బిలి, బొబ్బిలి మండలం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం లో కొంతమంది పెద్దలకు అప్పగించదానికి చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడారు. ముందుగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం కొబ్బరికాయ పొట్టి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుద్ధి మార్చాలని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు విరమించుకోవాలని భగవంతుడుని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం భారీ ర్యాలీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం నుండి దక్షిణ దేవుడు సెంటర్ వరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవద్దని ప్రభుత్వ నిర?యం మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీకి అనుమతి లేదని పట్టణ సీఐ సతీష్ కుమార్ మాజీ ఎమ్మెల్యే శంబంగి కి తెలిపారు. దీంతో దక్షిణ దేవుడు వద్ద మాజీ ఎమ్మెల్యే శంబంగి ర్యాలీ విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటి గోపాల రావు, సావు వెంకట మురళీ క ృష్ణరావు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కౌన్సిల్ సభ్యులు చోడిగంజి రమేష్ నాయుడు, ఎస్ రామక ృష?, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడులు నివారణ పై శిక్షణ

విశాలాంధ్ర -గంట్యాడ: బాల బాలికలపై లైంగిక దాడుల నివారణ పై బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎస్వి రమణ మాట్లాడుతూ బాల బాలికలు లైంగిక వేధింపులకు గురికాకుండా. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల శారీరక మానసిక ఇబ్బందులను తెలుసుకొని వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు నీలకంటేశ్వర్ రెడ్డి ఐసిడిఎస్ పిఓ ఉమాభారతి గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ హేమలత డాక్టర్ వందన ఎంఈఓ విజయ్ కుమారి ఆర్కే ఎస్కే కౌన్సిలర్ లావణ్య, డీఎంహో సుజాత, వన్‌స్టాప్ సెంటర్ ఏవో విజయలక్ష్మి, నరవజ్యోతిబాపూలే స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట రమణమ్మ, బెజ్జిపురం ఎన్జీవో యూత్ క్లబ్ సోషల్ వర్కర్ పద్మ, కేజీబీవీ ప్రిన్సిపాల్ అల్లు జ్యోతి బీసీ హాస్టల్ వార్డెన్ విశ్వనాథ శర్మ ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రక్ షీట్లు వేగంగా జారీ చేయాలి : జేసీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బంధీగా నిర్వహించాలని, ట్రక్ షీట్లను వేగంగా జారీ చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు. ఆయన దత్తిరాజేరు మండలంలో బుధవారం పర్యటించారు. పెదమానాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ సిబ్బంది నిర్వహిస్తున్న కొనుగోలు ప్రక్రియను, తేమ కొలిచే విధానాన్ని పరిశీలించారు. రైతులు ఇబ్బంది పడకుండా వీలైనంత వేగంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ సత్య మోడర్న్ రైస్‌మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్‌షీట్లు, గోనె సంచులను పరిశీలించారు. ట్రక్ షీట్లు జారీ ఆలస్యం అవుతోందని గుర్తించి, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సజావుగా మిల్లింగ్ పూర్తి చేసి, సిఎంఆర్ అందజేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మండల తాహసీల్దార్, ఎంపిడిఓ, ఓఏ తదితర అధికారులు పాల్గొన్నారు.

చిన్న తరహా పరిశ్రమలకు జెడ్‌ఈడ్ సర్టిఫికేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-వేపాడ: చిన్న తరహా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయాలు చేరువ చేయడానికి వేపాడ మండలం వెలుగు ఆఫీసులో గురువారం ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు నిర్వహించారు. విజయనగరం జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఆదేశానుసారం ఏజెడ్ కంపెనీ సీఈఓ కాళ్ల జగపతి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మోహన్ రామ్ ఆధ్వర్యంలో జీరో ఎఫెక్ట్ జీరో డిఫెక్ట్ (జెడ్‌ఈడ్) సర్టిఫికేషన్ పై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.చిన్న తరహా పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా జెడ్‌ఈడ్ సర్టిఫికేట్ అందజేస్తోందని తెలిపారు.కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు,ఇతర ప్రయోజనాల వివరాలు సమావేశంలో తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం డి.సూర్యనారాయణ, సీసీ సత్యనారాయణ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముంజేరు దళితుల పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి : విరసం నేత బూసి

విశాలాంధ్ర-భోగాపురం : ముంజేరు లో అధికారుల సమక్షంలోనే దళిత మహిళలపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఎస్సీ కాలనీ మీదుగా నిర్మించే మురుగు కాలువ నిర్మాణం నిలిపి వేయాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముంజేరులో గత 5 ఏళ్లుగా ఇతరులు వాడే మురుగు నీరు దళిత వాడ లోకి రావడం పై వివాదం నడుస్తున్న నేపథ్యంలో న్యాయం కోసం సిద్ధార్థ నగర్ కాలనీ వాసులు చేపట్టిన రిలే నిహారాహార దీక్ష శిబిరాన్ని విదసం ప్రతినిధులు సందర్శించారు. దీనికి ముందు విదసం నేతలు ఎస్సీ కాలనీలో పర్య టించి వివాద నిర్మాణాలను, గ్రామ మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించి దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు.. వెంకట రావు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా ముంజేరు గ్రామం లో మెయిన్ రోడ్డు ను ఆనుకుని ఎడమ వైపు ఉన్న ఊరి మురుగునీరు రోడ్డు కింద కల్వర్టు ద్వారా కుడి వైపు కాలువకు వెళ్లేదని కానీ గ్రామస్తుల స్వల్ప వివాదాన్ని ఆధిపత్య ప్రతిష్ట గా పెంచుకుని కొత్తగా 250 కాంక్రీటు కాలువ నిర్మించి మురుగు అవుట్ లెట్ దళిత కాలనికి మళ్లించడం అవివేకం అన్నారు.. వైసిపి ప్రభుత్వ హయాంలో ఈ కాలువ నిర్మాణంకి వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి నాడు జనసేన నాయకురాలు నాగ మాధవి మద్దతు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచి నేడు మాట మార్చి ఇరువర్గాల మధ్య ఘర్షణను పెంచారని ఆరోపించారు. గ్రామంలో ఇతరులు వాడిన బాత్ రూమ్ మురుగు, పశువుల మురుగు దళిత వాడను ముంచెత్తి కాలుష్యం పెరిగి జనం రోగిష్టులు అయ్యే ప్రమాదం ఉందన్నారు. అధికారులు ఎమ్మెల్యే ప్రాపకం కోసం తాపత్రయం పడకుండే చట్టబద్ధంగా, నిజాయితీగా నడుకోవాలని హితవు పలికారు.. దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు..పాంద్రంగి రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్, బిఎస్పీ నేత ఏరుకొండ వెంకట రావు, బోణీ తోట రావు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన విద్యాశాఖాధికారి

విశాలాంధ్ర-వేపాడ:మండలంలోని బక్కునాయుడు పేటలో గలకస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పాల్ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం పదోతరగతి విద్యార్థులతో సమావేశమై 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను సమగ్రంగా వినియోగించుకుని ప్రతి విద్యార్థి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. కిరణ్మయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల విద్యను ప్రైవేట్ చేసి దోచుకోవద్దు

విశాలాంధ్ర- చీపురుపల్లి :కోటి సంతకాల ప్రజా పోరాటంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, డాక్టర్ బొత్స అనూష, యువ కెరటం డాక్టర్ బొత్స సందీప్ నాలుగు మండలాల నాయకులు సారథ్యంలో చరిత్రాత్మక నిరసన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర?యంపై ప్రజాగ్రహం, నిరసన రూపంలో చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రం మారుమోగింది, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ' పిలుపు చీపురుపల్లిలో ఒక భారీ ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంది. మూడు రోడ్ల జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు, వైద్య విద్యార్థులుఅసాధారణస్పందనచూపారు."వైద్య ంవ్యాపారంకాదు!", "ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరించొద్దు!", "పేద విద్యార్థి భవిష్యత్తును కాపాడాలి!" వంటి నినాదాలతో చీపురుపల్లివీధులు హెూరెత్తాయి. వైద్య విద్య అనేది పేద, మధ్యతరగతి విద్యార్థి యొక్క హక్కు. ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ పేరుతో కొద్ది మంది వ్యాపారుల చేతుల్లో పెట్టే ప్రయత్నాన్ని మేము తీవ్రంగా ప్రతిఘటిస్తాం. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స అనూష, బొత్స సందీప్ బాబు, పార్లమెంట్ పరిశీలకులు కేవీ సూర్యనారాయణ రాజు, ఎక్స్ డి సి ఎం ఎస్ చైర్మన్ సిరువూరు రమణ రాజు, జిల్లా వైయస్సార్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఇప్పిలి ఆనంత్, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, యూత్‌నాయకులు బెల్లానవంశీ,బెల్లనత్రినాథ్, కరిమజ్జి శ్రీనివాసరావు, పతివాడరాజారావు, గరివిడిమండలనాయకులుమీసాలవిశ్వేశ్వరరావు, జడ్పిటిసివాకాడ శ్రీనివాసరావు,బమ్మిడి కార్తీక్, మెరకముడిదాం నాయకులు తాడ్డివేణుగోపాల్, కోట్ల వెంకటరావు, గుర్ల నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, సీర అప్పలనాయుడు,బెల్లాన బంగారినాయుడు, వంటి కీలక నాయకత్వం మొత్తం పాల్గొంది.వీరితో పాటు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, వైద్య మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉండాలి :భీశెట్టిబాబ్జి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని,వారి కనీస అవసరాలు తీర్చేందుకి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శ్రీ విజయదుర్గ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షుడు దవడ కొండబాబు అధ్యక్షతన బుధవారం సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంకి భీశెట్టి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులను సదరన్ రీ వెరిఫికేషన్ పేరుతో ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు, కనీసం కదల్లేని వారిని సుదూర ప్రాంతంలోని ఆసుపత్రికి వెళ్ళమని ఆదేశాలు జారీచేశారని కొంతమంది కొత్తవారికి పింఛన్లు మంజూరు చేయాలని, నిజమైన వికలాంగులను ప్రభుత్వం ఇబ్బందులు పెట్టవద్దని కోరారు, శ్రీవిజయదుర్గ విభిన్న ప్రతిభావంతుల జ్యూట్ బ్యాగ్ తయారీ కేంద్రం లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లను అందచేశారు,నిత్యం విభిన్న ప్రతిభావంతుల అండగా ఉండే దవడ కొండబాబు ని ఘనంగా సన్మానించారు,ఈ సమావేశంలో ట్రైనర్ తాలాడ దీప్తి,మాతృభూమి సేవాసంఘం ఇప్పలవలస గోపాలరావు, కరక వెంకటరమణ, మజ్జి సత్యనారాయణ, రామునాయుడు,రమ్య తదితరులు పాల్గొన్నారు.

వల్లంపూడి గ్రామ యువత ఉదారత మారిక పాఠశాల గిరిజన విద్యార్థులకు చలికోట్ల పంపిణీ

విశాలాంధ్ర -వేపాడ: వ ం ం డ ల ం ల ో ని కరకవలస పంచాయతీ శివారు గిరి శిఖరం మారిక గిరిజన గ్రామంలో గల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చలి నుండి రక్షణ కల్పించేందుకు వల్లంపూడి గ్రామ యువత ముందుకొచ్చారు.బుధవారం మారిక గిరి శిఖర గ్రామానికి చేరుకున్న యువకులు రుద్రహరి (సీఆర్ పీఫ్), జి.ప్రసాద్, శానాపతి జ్యోతి సారథ్యంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, కలిసి సుమారు రూ.10 వేల విలువైన చలికోట్లు (స్వెట్టర్లు) ను మొత్తం 27 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందరరేగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు సమష్టిగా వల్లంపూడి యువత సేవాభావాన్ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి
జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్

విశాలాంధ్ర -దత్తిరాజేరు:ప్రతి విద్యార్థి, విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు అహర్నిశలు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్ కోరారు. ఆయన బుధవారం దత్తరాజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, ఐఏఎస్ అధికారి మిత్తిరెడ్డి కుర్మారావు ప్రస్తుతం కరా?టక రాష్టం లో సర్వ శిక్ష డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. ఆయన తాను చదువుకున్న పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా, ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. గత విద్యా సంవత్సరం లో 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి 5 గురు విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, విలువైన పుస్తకాలతో బాటు నగదు బహుమతులు (రూ.5000/4000/3000/2000/1000) లను అందజేస్తున్నారు. ఈ బహుమతులను జిల్లా జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, మరియు మిత్తిరెడ్డి కుర్మారావు గారి తండ్రి మిత్తిరెడ్డి ఆదినారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మోహన్ రావు, దత్తిరాజేరు తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యాశాఖాధికారి సుధాకర్, కుర్మారావు, వెంకటరమణ, పాఠశాల హెడ్మాస్టర్ శశికళ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

కాపుసంభం గ్రామంలో అగ్ని ప్రమాదం
ఫైర్ సిబ్బంది చురుకైన చర్యలు



విశాలాంధ్ర-గరివిడి:కాపుసంభం గ్రామంలో బుధవారం చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఘటన చోటుచేసుకున్న వెంటనే అప్రమత్తమైన ఫైర్ శాఖ సిబ్బంది తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తీసుకున్నారు.సుమారు 5 ఎకరాల పొడి గడ్డి ఈ అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. దగ్ధమైన భూమి మజ్జి శ్రీను (తండ్రి అప్పలస్వామి) కు చెందినదిగా గుర్తించారు.భూమి యజమాని తెలిపిన వివరాల ప్రకారం, సమీపంలో గల గుండమ్మ ఇంటి వద్ద వెలిగించిన దీపం కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చనే అనుమానం వ్యక్తమైంది.సమాచారం అందిన వెంటనే ఫైర్ శాఖ సిబ్బంది ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే పనుల్లో నిమగ్నమయ్యారు. సిబ్బంది శ్రమతో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావడంతో పెద్ద నష్టం తప్పింది.

గౌరవ వేతనం పెంపు కోరిన ఫీల్డ్ అసిస్టెంట్లు
డిప్యూటీ ఎంపీడీఓకు వినతి పత్రం సమర్పణ

విశాలాంధ్ర-వేపాడ:మండలంలో పనిచేస్తున్న ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు తమ గౌరవ వేతనాలను పెంచాలని కోరుతూ బుధవారం డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, మండేస్ విధానాన్ని రద్దు చేయాలని, మండల స్థాయిలో బదిలీలకు అవకాశం కల్పించాలని, కనీస గౌరవ వేతనం రూ.26వేలు నిర్ధారించాల్సిందిగా కోరారు.అదేవిధంగా,విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల భద్రతా సాయం అందించాలని డిమాండ్ చేశారు.గత కొన్నేళ్లుగా పని భారం గణనీయంగా పెరిగినా, వేతనాలు పెరగకపోవడంతో కుటుంబ పోషణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ, కార్డుల నవీకరణ, డేటా నమోదు వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తగిన గుర్తింపు,వేతనం లభించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.వారి సమస్యలను ఓర్పుతో విన్న డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపించి త్వరితగతిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ అధ్యక్షులు ఆతవ ఈశ్వరమ్మ, కార్యదర్శి ద్వారపూడి నాగేశ్వరరావుతో పాటు పలువురు ఫీల్డ్ అసిసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

విశాలాంధ్ర -గరివిడి:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉజ్వలా యోజన పథకం కింద వెదుళ్ళవలస గ్రామంలో 22 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పొయ్యి, సిలిండర్, రెగ్యులేటర్, పైప్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ చీపురుపల్లి అసెంబ్లీ సహా ఇంచార్జి మన్నెపూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబాలు కట్టెల పొయ్యిల వలన ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా కళ్లకు కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఈ పథకాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. ప్రతి మహిళ ఆరోగ్యం, గృహసురక్షనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నెపూరి సూర్యనారాయణ,బీజేపీ గరివిడి మండలం అధ్యక్షుడు గుంటబోయిన త్రినాథ్ రామ్, నెమ్మాది రామునాయుడు,సాగి రంగబాబు, నెమ్మాది శివ,గ్యాస్ డీలర్ నెమ్మాది రామ్మోహన్,లబ్ధిదారులు, గ్యాస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

10వ తరగతి మోడల్ పేపర్స్ బుక్‌లెట్స్ ఆవిష్కరన

విశాలాంధ్ర-గరివిడి:ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన నిపుణులతో రూపొందించిన10వ తరగతి మోడల్ పేపర్స్ బుక్‌లెట్స్ ను గరివిడి మండల విద్యాశాఖాధికారులు పి. రామారావు గారు, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. నిర్మల గారు గరివిడి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు.7 సబ్జెక్టుల కోసం ప్రతి సబ్జెక్టుకు 4 మోడల్ పేపర్లతో కూడిన ఈ బుక్లెట్‌లు విద్యార్థుల పరీక్షా సిద్ధతకు ఎంతో దోహదం చేస్తాయని కార్యక్రమంలో నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎ. సత్య శ్రీనివాసు, బి. బంగార్రాజు, మండల అధ్యక్షులు ఎం. రవికుమార్, ఉపాధ్యాయ సిబ్బంది ఎం. సాహితీ, ఆర్. రామునాయుడు, జి.వి.ఎస్.ఎన్. మూర్తి, కె. శశి భూషణ్, డి. పద్మ, టి. భారతి, విజయలక్ష్మీ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొంటూ యూటీఎఫ్ కృషిని ఎంఈఓ పి. రామారావు గారు అభినందించారు.

పార్కులు మనందరి బాధ్యత: మున్సిపల్ కమిషనర్
రాజాం వైయస్సార్ పార్క్‌లో శ్రమదానం

విశాలాంధ్ర -రాజాం: రాజాం పురపాలక సంఘ పరిధిలోని సారథి రోడ్డులో ఉన్న వైయస్సార్ పార్క్‌లో బుధవారం ఉదయం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ఏ. రామచంద్రరావు స్వయంగా ముందుండడంతో వాకర్లు, సిబ్బంది, శానిటేషన్ విభాగం కలిసి పార్క్‌ను శుభ్రపరిచే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.పార్క్‌లో పేరుకుపోయిన చెత్తను సేకరించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించారు. కోనేరు ప్రాంతంలో నిల్వైన వ్యర్థాలను కర్రల సహాయంతో తొలగించి నీటి నిల్వ ప్రాంతాన్ని శుభ్ర పరచడం జరిగింది. ప్రజలు ఉపయోగించే ప్రదేశాలు స్వచ్ఛంగా ఉండాలన్న లక్ష్యంతో అందరూ కలిసికట్టుగా పనిచేయడం ప్రత్యేకతగా నిలిచింది.కమిషనర్ రామచంద్రరావు మాట్లాడుతూ పార్కులు ప్రభుత్వపు ఆస్తులు మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యానికి అండగా ఉండే ప్రదేశాలు. వాటిని శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత. వాకర్లు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు తన పరిసరాల పట్ల జాగ్రత్తగా ఉంటే పట్టణం మరింత అందంగా మారుతుంది అని అన్నారు.శానిటేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.ప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు, వాకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా శుభ్రత పట్ల ప్రజల్లో పెరిగిన అవగాహన స్పష్టమైంది.

ఈపీఎఫ్ కనీస పెన్షన్ పెంపు కోరుతూగరివిడిలో పెన్షనర్ల ధర్నా

విశాలాంధ్ర -గరివిడి:ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ.9,000 గా నిర్ధారించాలని, పెన్షన్ దారులకు ఉచిత వైద్యం అందించాలని, ప్రయాణ రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న దేశవ్యాప్త ధర్నాకు సంఘీభావంగా గరివిడి మండల కార్యాలయం సమీపంలో స్థానిక పెన్షనర్లు ధర్నా నిర్వహించారు.తదనంతరం తమ డిమాండ్లను వివరించిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో గారికి పెన్షనర్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.ఎస్.ఎన్. మూర్తి సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జయ విశ్వనాథరాజు, ట్రెజరర్ ఏ. గౌరీ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కంది రామారావు, కమిటీ సభ్యులు గంట్యాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి ఋణలక్ష్యాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర -మెరకముడిదాం:మండల వెలుగు సమైక్య కార్యాలయంలో బుధవారం తాడేలా స్వాతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నకు స్త్రీనిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ డీజీఎం కృష్ణమనాయుడు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏజీఎం ఎ.చిట్టిబాబు ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డి పి ఎం స్వామినాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీఎం మాట్లాడుతూ స్త్రీనిధి రుణాలు మంజూరీ లక్ష్యం 12.56 కోట్లు పూర్తి చేయాలని కోరుతున్నారు. రికవరీ శత శాతం ప్రతీ నెల పూర్తి చేయాలని కోరారు. మండల స్పెషల్ ఆఫీసర్ స్త్రీనిధి ఏజీఎం మొబైల్ బుక్ కీపింగ్ సక్రమంగా చేయాలని, ప్రతీ నెల గ్రామ సంఘం పుస్తక నిర్వహణ జరగాలని, అన్ని రకాల రుణాలు రికవరీ శత శాతం ఉండాలని, బ్యాంకు రుణాలు మైక్రో క్రెడిట్ ప్లాన్ పద్ధతి లో ప్రతీ నెల పూర్తి కావాలని కోరడం జరిగినది. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ద్వారా అమలు అవుతున్న కషాయాలు, కూరగాయలు, పెరటి తోటలు కూరగాయలు పెంపకం గూర్చి విత్తనాలు పేకట్లు అమ్మకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు, గ్రామ సంఘం సహాయకులు, సీసీ లు, ప్రకృతి వ్యవసాయం స్టాఫ్ పాల్గొన్నారు.

బహిరంగ వేలం పాట నిర్వహింపు
చీరలు జాకెట్లు కొబ్బరికాయలకు వేలం

విశాలాంధ్ర -చీపురుపల్లి :అమ్మవారి ఆలయం వద్ద భక్తులు విడిచిన చీరలు జాకెట్లు, కొబ్బరికాయలు నిమిత్తము ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్ నానాజీ బాబు ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు.
విజయనగరం జిల్లా,చీపురుపల్లి మండలం మరియు గ్రామం నందు వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు భక్తులచే వదిలివేయబడిన చీరలు మరియు జాకెట్ ముక్కలు, కొబ్బరికాయలో సగభాగం ప్రోగు చేసుకోను నిమిత్తం టెండర్ కం బహిరంగ వెలము అనగా తే 10.12.2015 ది నాడు శ్రీ జి. శ్యామ్ ప్రసాద్, తనిఖీ దారు, దేవదాయ, ధర్మాదాయ శాఖ సమక్షములో టెండర్ కం బహిరంగ వేలము జరుపుగా కొబ్బరి కాయలో సగభాగము ప్రోగు చేసుకోను హక్కు లైసెన్సు కొరకు శ్రీ అందె. కనకరాజు వారు రూ. 1,40,000/- లు మరియు చీరలు మరియు జాకెట్ ముక్కలు ప్రోగు చేసుకోను హక్కు లైసెన్సు కొరకు శ్రీ అందె. కనకరాజు s/o.సూర్యనారాయణ వారు రూ. 119000/- లు హెచ్చుపాట పాడుకొని యున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు ఫాల్గొనియున్నరు.

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర -గజపతినగరం:ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని బుధవారం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 60 వేల సంతకాల సేకరణ ప్రతులను జిల్లా కేంద్రానికి తీసుకెళ్లే వాహనాన్ని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడమే చంద్రబాబు లక్ష్యమని, ఈ నిర్ణయం విరమించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కాలినడకన భారీ ర్యాలీగా చంపావతి బ్రిడ్జి వరకు వెళ్లి విజయనగరం తరలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు గార తవుడు, రౌతు రాజేశ్వరి, నరసింహమూర్తి, మరియు నియోజకవర్గంలోని ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులను పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర- గజపతినగరం:మానవ హక్కులను పరిరక్షించుకోవాలని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందరరేగా బుధవారం మండలంలోని మరుపల్లి గ్రామంలోని కేజీబీవీ విద్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు తమ హక్కులకు భంగం కలిగినప్పుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి సూర్యనారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నీటి పారుదల శాఖా మంత్రినిమర్యాదపూర్వకంగా కలిసిన జనసేననాయకుడు
దివ్యాంగుల సమస్యలపై వినతి

విశాలాంధ్ర -వేపాడ:వేపాడ మండలజనసేన సీనియర్ నాయకులు, ఏపీ దివ్యంగుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా మధు బుధవారం విజయవాడలోని క్యాంప్ ఆఫీస్‌లో ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ మాత్యులు నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.దివ్యాంగులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని, వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చినట్లు కోలా మధు తెలిపారు.

రావి వలసలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర -చీపురుపల్లి :చీపురుపల్లి మండలం రావి వలస గ్రామంలో చీపురుపల్లి పట్టణానికి చెందిన సత్యరామ డిగ్రీ కాలేజీ లు బుధవారం నాడు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో గత మూడు రోజులుగా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అంటువ్యాధులు ప్రబలకుండా, పరిసరా పరిశుభ్రత పైన గ్రామస్తులకు ర్యాలీ రూపంలో కల్పించారు. అదేవిధంగా రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్న స్క్రబ్ టైపు జ్వరాలపట్ల గ్రామస్తులను అప్రమత్తం చేశారు. అదే విధముగా గ్రామానికి ఇరువైపులా రోడ్డునకు ఆనుకుని ఉన్న పొదలను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు పి ఓ టీ ముకుందరావు తదితరులు పాల్గొన్నారు..

ప్రకృతి వ్యవసాయంలో అంతరుపంటలతో అధిక లాభాలు సాధ్యం

విశాలాంధ్ర-పూసపాటిరేగ:పూసపాటిరేగ మండలం భరిణికం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ నార్త్ కోస్టల్ రీజనల్ టెక్నీకల్ అధికారి హేమసుందర్ రైతులకు సూచనలు అందించారు. కొంతలా మంగమ్మకి చెందిన సొంత పొలంలో మొక్కజొన్న పంటతో పాటు అంతరుపంటలుగా పెసలు, తోటకూర, గోంగూర, బొబ్బర్లు, గోరుచిక్కుడు, తెల్లజొన్న, మెంతులు, ఆవాలు, ధనియాలు వేసుకోవడం వలన రైతులకు కలిగే లాభాలను ఆయన వివరించారు.అంతరు పంటలు వేసుకోవడం వల్ల కలుపు నివారణ, మట్టి సారవంతం పెరుగుదల తో పాటు అధిక ఆదాయం లభిస్తుందని హేమసుందర్ తెలిపారు. అలాగే సరిహద్దు పంటలు ఉంచడం ద్వారా కొన్ని రకాల పురుగులు, తెగుళ్లను సహజరీతినే నియంత్రించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విక్రమ్, కమల,కొంతలా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర -రాజాం:ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి రాజాం నియోజకవర్గంలో విశేష ప్రజా మద్దతు లభించింది. పార్టీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వైయస్సార్ సీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ర్యాలీని ఎంఎల్సీ పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ ఇంచార్జ్ తలే రాజేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు టంకాల అచ్చెన్నాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు, పాలవలస శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టారు.కార్యక్రమం ప్రారంభంలో నేతలు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజల నుంచి సేకరించిన సంతకాల పత్రాలుతో ఉన్న వాహనానికి జెండా ఊపి జిల్లా పార్టీ కార్యాలయం వైపు పంపించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం పేదల ఆరోగ్య హక్కులను హరణ చేసే నిర్ణయమని కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గానికి చెందిన రాజాం టౌన్, రూరల్, వంగర, సంతకవిటి, రేగిడి, ఆమదాలవలస మండలాల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్‌ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల కమిటీలు, నాయకులు, కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



విశాలాంధ్ర -బొండపల్లి :బొండపల్లి మండలంలోని ఒంపిల్లి దగ్గర ఉన్న శాంతి నివాస్ అనాథశ్రమంలో సహాయ సూర్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్,గుడ్లు,స్నాక్స్ ఐటమ్స్ ను వితరణ ఇచ్చారు.ఫౌండేషన్ సభ్యుడు బలివాడ అక్షయ్ పుట్టినరోజు సందర్భంగా ,వారి సహకారంతో ఆశ్రమంలోని పిల్లల కోసం వీటిని అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయి కుమార్,రేవంత్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ " సభ్యుల పుట్టినరోజులు నాడు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధాశ్రమాలలో అన్నదానం మరియు వస్త్రధాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు బి. రమ్య,సభ్యుడు శ్యామ్ పాల్గొన్నారు.

ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తాం మాజీ ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-చీపురుపల్లి :మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానం పైన ప్రజల తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు . బుధవారం నాడు చీపురుపల్లి మూడు రోడ్ల కూడలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సేకరించిన కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రానికి తరలించడం కొరకు కార్యకర్తలు నియోజకవర్గం నాయకుల సారథ్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్య పేద విద్యార్థి హక్కుని ప్రతి పేదవానికి ఉచిత వైద్యం ఉచిత విద్య అందజేయాలని ఆయన కోరారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కూటమి పాలకులు, 18 నెలల పాలనలోనే ప్రజల నుండి వ్యతిరేకతను చవిచూస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష, కుమారుడు బొత్స సందీప్, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ, బెల్లాన త్రినాథ్, పతివాడ రాజారావు, చీపురుపల్లి గరివిడి మెరకముడుదాం గొర్ల మండలాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని చీపురుపల్లి పట్టణ శివారు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రమునకు ప్రత్యేక వాహనాల ద్వారా కోటి సంతకాల పత్రాలను నాయకులు తరలించారు.

కొత్త పైపులైను, తాగునీరు కూళాయి లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం అమ్మి గారి కోనేరు గట్టు ప్రజలకు గత 30 సంవత్సరాలుగా తాగునీరుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే బేబి నాయన దృష్టికి మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు తీసుకువెళ్లడంతో గత 30 సంవత్సరాలుగా త్రాగునీరు కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యను పరిష్కరించారు. దీంతో అమ్మి గారి కోనేరు గట్టు ప్రజలు ఎమ్మెల్యే బేబి నాయన కు మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి,ఏఈ ఈశ్వర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 9.70 కోట్ల తో రహదారుల మంజూరు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారులను అభివృద్ధి పరుస్తూ కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక న్యాయం తీసుకొని రహదారుల నిర్మాణం కొరకు 9.70 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏ పి ఆర్ ఆర్ ఎస్ పి ద్వారా శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు కృషితో రహదారుల అభివృద్ధికి రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యి అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి అంటే కల కాదు కళ్ళ ముందు కనిపించే వాస్తవం అని మరోసారి నిరూపమైంది అన్నారు. మేక ముడత మండలం గరరే గొట్టుపల్లి రోడ్డు నుండి నరసయ్య పేటకు,గుర్ల మండలం ఆనందపురం నుండి పూతక పేట వయా చింతలపేటకు, గుర్ల అప్రోచ్ రోడ్డు నుండి పెదమంచిపేట వరకు, గరివిడి జి జి రోడ్డు నుండి ఇప్పలవలస రోడ్డు వయా రేగటి వరకు రహదారులకు నిధు మంజూరయ్యి అన్నారు. గరివిడి మండలం జి జి రోడ్డు నుండి కుమరం రోడ్డు వయా విజయరాంపురం వరకు, గరివిడి జి జి రోడ్డు నుండి తాటి కూడా వయా గడ్డ పోలీసు వరకు రహదారులు మంజూరయ్యి అన్నారు. చేరి పేట నుండి గరివిడి రైల్వే స్టేషన్ వరకు, గరివిడి రోడ్డు నుండి తాటి గూడ వరకు రహదారులు మంజూరయ్యాయి అన్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండలం కలిసెట్టిబడి రోడ్డు నుండి పెదనాడపల్లి వయా చిలకరాల బడి వరకు, మండలంలోని లావరు రోడ్డు నుండి మొగదిపేట వయా పత్తికాయ వలస వరకు, రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన ఆయన వివరించారు. రహదారుల నిర్మాణంతో ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, పైల బలరాం తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం : క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల నుండి పలు వివరాలను సేకరించారు. ముఖ్యంగా పారిశుధ్యపరంగా సిబ్బంది ఏవిధంగా పనిచేస్తున్నారు, తడి చెత్త పొడి చెత్త అందిస్తున్న తీరు, రెండు బుట్టల విధానం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య విధానాన్ని గమనించారు. 55వ నెంబర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అన్న క్యాంటీన్ పరిశీలించారు. ముందుగా పారిశుధ్య పనితీరును గమనించారు.పారిశుధ్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. పూడిక తీత పనులు ముమ్మరంగా సాగాలన్నారు. అనంతరం 55 వ నెంబర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, స్వఛ్ఛ సచివాలయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అనంతరం అన్న క్యాంటీన్ ను సందర్శించి, ప్రజలకు అందుతున్న ఆహారం వంటి విషయాలు, పారిశుధ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరంలో వివిధ జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ సేఫ్టీ రికమండెడ్ పనులను పరిశీలించారు. అనంతరం కే ఎల్ పురం రాజులు వీధి ప్రాంతంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను తనిఖీ చేశారు.

విజన్ బిల్డింగ్ మాడ్యూల్ రెండో రోజు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-డెంకాడ: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం విజిల్ బిల్డింగ్ మాడ్యూల్ శిక్షణ కార్యక్రమం రెండో రోజు వెలుగు అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులకు స్వయం సహాయక సంఘాల్లో చేరికకు ముందు ఉన్న పరిస్థితులు, చేరిన తరువాత ఆర్థిక, సామాజిక, రాజకీయ, ఆరోగ్య అంశాల్లో వచ్చిన మార్పులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సభ్యుల సమస్యల పరిష్కారానికి ప్రతీకగా 'థ్రెడ్ గేమ్' ద్వారా చిక్కుముడుల నుంచి ఎలా బయటపడవచ్చో ఆచరణాత్మకంగా వివరించారు. తరువాత శిక్షణార్థులు తమ వ్యక్తిగత లక్ష్యం, కుటుంబ లక్ష్యం, గ్రామ/సమాజ స్థాయి లక్ష్యాలు గురించి ప్రజెంటేషన్ రూపంలో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం సభ్యుల్లో అభివృద్ధి దిశగా స్పష్టమైన విజన్ నిర్మాణానికి దోహదపడింది. కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు తుమ్మురోతు లలిత, సీసీలు సూరిబాబు విశ్వేశ్వరరావు మంజుశ్రీ, అకౌంటెంట్ రాజేశ్వరి ఆపరేటర్ మణి,వీఓఏలు, సిబ్బంది మరియు గ్రామ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.ఎస్ఇ ఆర్ పి వెలుగు సంస్థ చేపడుతున్న ఇటువంటి శిక్షణలు గ్రామీణ మహిళల శక్తివృద్ధికి, సంఘాల బలోపేతానికి తోడ్పడుతున్నాయి. తెలియజేశారు.

వాహనాలపై పాత చలనాలు ఉంటే కట్టుకోవాలి

విశాలాంధ్ర-రామభద్రపురం : వివాహనాలపై గతంలో పోలీసులు విధించిన చలానాలో ఉంటే తక్షణమే వాటిని కట్టుకోవాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే నారాయణరావు అన్నారు. బుధవారం కొట్టక్కి చెక్పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ లు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమగా ఉండాలని లేదంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనాలపై పెండింగ్ చలనాలు ఉంటే వాహనమును సీజ్ చేయవలసి వస్తుందని తెలిపారు. ప్రతి వాహనదారుడుకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని అన్నారు. అలాగే వాహనానికి సంబంధించిన బీమా చేయించుకోవాలని సూచించారు. అలాగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే చెక్పోస్ట్ నుంచి వదలాలని అక్కడ ఉన్న సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చెక్పోస్ట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సేకరణ తరలింపు ప్రక్రియలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు...

విశాలాంధ్ర-విజయనగరం: నగరంలో చెత్త సేకరణ తరలింపు ప్రక్రియలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని ప్రజారోగ్య సిబ్బందికి, కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. డివిజన్ వారీగా వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ శతశాతం జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ట్రేడ్ లైసెన్సులు విధింపు మరియు వసూళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అడ్మిన్ మరియు హెల్త్ కార్యదర్శులు సంయుక్తంగా కమర్షియల్ బిల్డింగుల సర్వే చేపట్టి ఆయా భవనాలలో ఉన్న దుకాణ సముదాయాలకు ట్రేడ్ లైసెన్సులు వర్తింపచేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

13 తులాల బంగారం అపహరణ

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలం బాలకవివలస గ్రామంలో దొంగతనం సంభవించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన కిలారి కమల భర్తతో కలిసి పొలం పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసుకొని వెళ్లారు. తిరిగి వచ్చాక తాళం యథావిధిగానే ఉన్నప్పటికీ, ఇంటి బీరువాలో భద్రపరచిన 13 తులాల బంగారం చోరీకి గురైంది.పరిస్థితిని గమనించిన వెంటనే కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారంతో సీఐ ఉపేంద్ర తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. కేసును నమోదు చేసి దొంగలను పట్టుకునేందుకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

కేశవ జ్యూట్ మిల్లులో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-రాజాం: బుధవారం కేశవ జ్యూట్ మిల్లులో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శారదాంబ ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ముఖ్యంగా మిల్లులో పని చేసే కార్మికులకు న్యాయ సంబంధిత అవగాహన, చట్ట పరిజ్ఞానం అందించడానికి ఏర్పాటు చేయబడింది. సదస్సులో రాజాం సీఐ ఉపేంద్ర రావు కూడా పాల్గొని, కార్మికులకు వారి హక్కులు, కాంట్రాక్ట్, ఫ్రేమ్‌వర్క్‌లో ఉండే చట్టపరమైన హక్కులు, ఉద్యోగ సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునే మార్గాలపై వివరంగా న్యాయ సలహాలు అందించారు. ఆయన ఉద్యోగులకు సరైన మార్గదర్శకత కల్పించడం ద్వారా వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కార్మికులు, యాజమాన్య ప్రతినిధులు మరియు అడ్వకేట్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అడ్వకేట్లు రెడ్డి విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, యాజమాన్యం ప్రతినిధి జగన్మోహన్‌రావు, వికాస తరంగిణి, టీటీవి రమణమూర్తి తదితరులు న్యాయ పరమైన వివిధ అంశాలపై వివరణలు ఇచ్చారు.

ఘనంగా జెడివలసలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన గ్రామ ప్రజలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని జెడివలస గ్రామంలో నూతనంగా నిర్మించిన నందమూరితారక రామారావు విగ్రహాన్ని స్థానిక ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.బి.ఎ.రాంప్రసాద్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహావిష్కరణకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు మండల తెలుగుయువత అధ్యక్షుడు రాయవరపు శంకరరావు, గ్రామ పార్టీ అధ్యక్షురాలు రాయవరపు సత్యవేణి,మాజీ సర్పంచ్ సత్యవతి, గ్రామ టీడీపీ నేతలు గొర్లె ఎర్నాయుడు, గొర్లె వెంకటసత్యం, సంతోష్ తదితరులతోపాటు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ జెడివలస గ్రామంలో తనకు లభించిన ఆదరణ చూసి ఎంతో ఆనందం కలుగుతోందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానీయుడు ఎన్‌టిఆర్ అని, ఆయన ఆశయాలను అందరం పాటించాలన్నారు. జెడివలస గ్రామం టీడీపీకి పుట్టినిల్లు వంటిదని ఈనాటికి పూర్వవైభవం వచ్చిందని అన్నారు. స్థానిక ఎన్నికలలో అందరూ ఐక్యంగా విభేదాలు పక్కనబెట్టి అభ్యర్థులను గెలిపించి నాదగ్గరకు రావాలని సూచించారు. అంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. సమావేశంలో ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా రాయవరపు శంకర్, సత్యవేణి దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో రాయవరపు ముత్యాలనాయుడు జ్ఞాపకార్థం నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పి.వి.రత్నాజీ, రాష్ట్ర కొప్పల వెలమకార్పొరేషన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు వర్రిరమణ, పోలిపర్తి స్వామినాయుడు,కొత్తలి సూర్యారావు, కొటాన విజయ్, ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజు, ఉపాధ్యక్షుడు రాయవరపు శ్రీను, టీడీపీ నేతలు కొమ్మినేని శ్రీను, సూర్రెడ్డి ఝాన్సీ, కొటాన లక్ష్మి,పత్రిఅప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

పేరుకే పంచాయితీ తప్పా ... దశాబ్దాలు మారిన తారు రోడ్డు నిర్మాణం కు నోచుకోని గ్రామం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో గోపాలవలస గ్రామ పంచాయితీ గ్రామ ప్రజలకి రోడ్డు సదుపాయం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని విలేకర్ల తో పలువురు వాపోతున్నారు. గోపాలవలస గ్రామం పంచాయితీ గా పేరుకే తప్ప బి టి తారు రోడ్డు నిర్మాణం కరువై ఇలా డొంకలు నుంచి, వర్షాలు పడితే ముదుకుదు బురదలో, రాత్రి వేళల్లో అయినా బిక్కు బిక్కుమాంటూ ఈ ఇరుకు మట్టి రోడ్డు నుంచే జాతీయ రహదారి కి వెళ్ళక తప్పదని, అలాగే స్కూల్ విద్యార్థులు మా గ్రామం నుంచి చదువుకునేందుకు వెళ్లేందుకు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు కానీ, వృద్ధులు కానీ అత్యవసరం గా హాస్పిటల్ కు తీసుకు వెళ్లాలన్న మాకు రోడ్డు సదుపాయం లేక సకాలంలో వాహనాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని, దశాబ్దాలు కాలం నుంచి ఎన్ని ప్రభుత్వాలు మారిన మా గ్రామానికి ఇదిగో తారు రోడ్డు వేస్తాం, అదిగో తారు రోడ్డు వేస్తాం అనడం తప్ప ఇప్పటివరకు బి టి తారు రోడ్డు నిర్మాణం మంజూరు అయ్యి నిర్మాణం జరిగేదెప్పుడో, మా గ్రామ ప్రజలు కు ఈ ఇరుకు రోడ్డు నుంచి ప్రయానించే ఇబ్బందులు తీరేదెప్పుడో, మారు మూల ప్రాంతాలకు కూడా తారు రోడ్డు నిర్మాణం అయ్యి సురక్షితం గా ప్రజలు ప్రయాణం చేస్తున్నారు కాని మా గోపాలవలస పేరుకే పంచాయితీ తప్ప మా గ్రామ ప్రజలకు తారు రోడ్డు నిర్మాణం కు వెనుకబడి ఉండడం మా దురదృష్టం కరం అని ప్రజలు అంటున్నారు. అధికారం లోకి వచ్చిన ప్రభుత్వాలని మెరపెట్టుకుంటున్న, ఎన్ని ప్రభుత్వాలు కు మెరపెట్టుకున్న మా గ్రామానికి రోడ్డు నిర్మాణం జరగక పోవడం మా గ్రామ ప్రజలు చేసుకున్న పాపం అని, ఇప్పటికి అయినా అధికార యంత్రాంగం మా గ్రామం పై దృష్టి పెట్టి తారు రోడ్డు నిర్మాణం జరిగేటట్టు చూడాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-దత్తిరాజేరు : కోటి సంతకాల శేఖరణ లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గజపతి నగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సూచనలతో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు ఆధ్వర్యంలో బుధవారం ప్రజల మద్దతు తో దత్తిరాజేరు మండల వైసీపీ నాయకులు కలిసి 60,000 సంతకాలతో దిగ్విజయం గా గజపతినగరం వైసిపి పార్టీ కార్యాలయం నుంచి జిల్లా కేంద్రం పార్టీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి అందజేశామన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణకు ప్రజలు నుంచి విశేష స్పందన వచ్చిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం హయంలో నిర్మించి మరియు నిర్మాణ దశలో ఉన్న వైద్య కళాశాలలను పూర్తిచేసే బాధ్యత కూటమి ప్రభుత్వం దేనని అన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, మండల యువజన విభాగం అధ్యక్షులు దత్తి చిరంజీవి, వైసీపీ నాయకులు మజ్జి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేల బావిలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రమాదవశాత్తు బావిలో పడి ఒక వ్యక్తి మృతి చెందాడని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో దిగువ హరిజన వీధికి చెందిన రేజేటి మురళి35 సం కూరగాయల మార్కెట్లో రోజువారి కూలీగా పని చేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో టీబీఆర్ థియేటర్ కు సమీపంలో బావిలో కాలుజారి పడిపోయి మృతి చెందాడని తెలిపారు. ఈయన బహిర్భూమికి వెళ్లి కాలుజారి పడిపోయాడని తెలిపారు. భార్య పెంటమ్మ మ ఇ చ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అన్నారు. మృతదేహాన్ని శవ పంచనామ కొరకు బాడంగి ప్రభుత్వాసుపత్రి కితరలించమని అన్నారు పంచినామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగిస్తామని తెలిపారు.

స్నేహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-శృంగ వరపుకోట (రూరల్): మండలంలో రేగ పుణ్యగిరి గిరిజన ప్రాంత ప్రజలు 45 కుటుంబాలకు స్నేహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రగ్గులు స్వీట్లు పంపిణీ చేసారు ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి చలికాలంలో కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులను గుర్తించి సహాయ సహకారాలు అందించిన సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విజయవంతంగా నిర్వహించిన సభ్యులు అందరికి స్నేహ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు అట్లూరి వెంకట్రావు, కార్యదర్శి మంత సుబ్బారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజాగ్రహం

కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం -మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే కార్యక్రమాలు తప్ప ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు ఎప్పుడూ చేయలేదని, ఇప్పుడు కూడా కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో అదే పని చేస్తున్నారని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. పేద విద్యార్థులకు కూడా వైద్య విద్యను చేరువ చేయడంతో పాటు, ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలందించే లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో సీఎం శ్రీ వైయస్ జగన్, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలుపెట్టి, వాటిలో ఏడింటిని పూర్తి చేశారని ఆయన గుర్తు చేశారు. 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా మొదలయ్యాయన్న ఆయన, వాటితో సహా మొత్తం 10 కొత్త మెడికల్ కాలేజీలను టీడీపీ కూటమి ప్రభుత్వం పీపీపీ పేరుతో ప్రైవేటుపరం చేస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్సార్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమానికి విశేష స్పందన లభించిందని, కోటి సంతకాల కార్యక్రమానికి కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారని చెప్పారు. ఈనెల 17న గవర్నర్‌ను కలుస్తున్న వైయస్ జగన్, వాటన్నింటినీ సమర్పిస్తారని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం, కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన కనిపించింది. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కోటి సంతకాలు పెట్టారన్నారు. సాధారణంగా ఓ ప్రభుత్వ కళాశాల రావాలంటే 5 నుంచి 7 సంవత్సరాలు పడుతుందని. కానీ మేం మూడేళ్లలోనే తీసుకొచ్చేమన్నారు.. మంగళగిరిలో ఎయిమ్స్ పనులు, పదేళ్లయినా ఇంకా సాగుతున్నాయని,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం కూడా పూర్తిగా అసమంజసం. స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకపోవడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగిందని. నష్టాలు సాకుగా చూపి, సంస్థను అమ్మేయాలని చూస్తున్నారన్నారు. ఎందరో త్యాగాల వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటయిందన్నారు. కాబట్టి, స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం తన నిర్ణయం మార్చుకునేలా ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఇండిగో సంక్షోభానికి కేంద్ర మంత్రి బాధ్యులని. సమస్య తీవ్రత గుర్తించడంలోనూ, ఆ తర్వాత పరిష్కారంలోనూ ఆయన పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ చేసిన గందరగోళం వల్ల వందలాది ఇండిగో విమాన సర్వీసులు రద్దు కాగా, వేలాది ప్రయాణికులు నరకం చూశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు, వైసిపి నేతలు పాల్గొన్నారు

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చొరవతో పతివాడ సమస్యలపై హామీ

విశాలాంధ్ర-పూసపాటిరేగ: పతివాడ గ్రామ పంచాయతీలో నిర్వహించిన 'మన ప్రజలతో మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని వెంటనే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తాగునీరు, మౌలిక వసతులు, ఆధ్యాత్మిక అవసరాలపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.రాయుడుపేటలో కొత్త రామాలయం నిర్మాణానికి త్వరలోనే ప్రక్రియ ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న చిన్నారి చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2 లక్షలు ఆమోదింపజేశారు. తాగునీటిలో కలుషితం ఉందన్న ఫిర్యాదుపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను నీటి నాణ్యతను తక్షణం పరీక్షించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. రాయుడుపేట పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి కనీస వసతులను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు."ప్రజల సమస్యలన్నింటినీ త్వరగానే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే తో పాటు,మైపదా వెంకటేష్, వీ.రాజు, వంశి నాగరాజు, పతివాడ వెంకటేష్, రాయితీ జంగమయ్య, జనసేన నాయకులు జమ్మి రాజు, బాసి దుర్గా, పి.శ్రీను, రౌతు ఉపేంద్ర, నక్కాన రమణ తదితరులు పాల్గొన్నారు.